# న్యూస్ ఇండియా తెలుగు

NEWS INDIA TELUGU Telugu daily

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 సంచిక :163 ప్రచురణ : హైదరాబాద్ శనివారం,25-04-2026 పేజీలు: 8 వెల : 3- 00


# ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం

**తెలంగాణలో నేటి నుంచి రోడ్డెక్కనున్న బస్సులు!**



- సమ్మె విరమించేందుకు కార్మిక సంఘాల అంగీకారం
- శనివారం ఉదయం నుంచి యథావిధిగా బస్సు సర్వీసులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన భేటీ
- అధికారికంగా వెలువడనున్న ప్రకటన

తెలంగాణలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెకు తెరపడనుంది. ప్రభుత్వంతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు జరిపిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. దీంతో సమ్మెను విరమిస్తున్నట్లు జేఏసీ నేతలు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ నుంచే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కనున్నాయి. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రుల బృందం ఆర్టీసీ జేఏసీ నేతలతో సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షన్లు, ఇతర ప్రధాన డిమాండ్లపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. జేఏసీ నేతలు ప్రస్తావించిన అంశాలపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ హామీతో జేఏసీ నేతలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సానుకూల పరిణామంతో ఆర్టీసీ సేవలు తిరిగి సాధారణ స్థితికి రావడానికి మార్గం సుగమమైంది. సమ్మె విరమణ వార్తతో ప్రయాణికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# బీఆర్ఎస్ పార్టీపై మరోసారి విమర్శలు గుప్పించిన కవిత

**బీఆర్ఎస్ పార్టీ పేరుతో పాటు ఆత్మను కూడా మార్చుకుందని విమర్శ**

**మూల సిద్ధాంతం నుంచి తప్పుకుంటే పార్టీ మనుగడ సాగించలేదన్న కవిత**

**తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయన్న కవిత**



తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం పాతిక సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ పుట్టిందని, కానీ గత కొన్నేళ్లుగా ఆ పార్టీ తన పేరుతో పాటు పనితీరును, పార్టీ ఆత్మను కూడా మార్చుకుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రేపు కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న నేపథ్యంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడారు. పేరు మార్పు మొదలు ప్రతి విషయంలో టీఆర్ఎస్ మారిందని, దీనితో ఆ పార్టీకి ప్రజలతో ఉన్న పేగుబంధం తెగిపోయిందని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా తన ప్రాథమిక ఉద్దేశం, మూల సిద్ధాంతం నుంచి పక్కకు తప్పుకుంటే ఆ పార్టీ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని అన్నారు. బీఆర్ఎస్ తన ప్రాథమిక ఉద్దేశం నుంచి పక్కకు తప్పుకోవడం వల్ల ఆ పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం మారినా తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నారు. వీటిని సాధించడమే తాను ప్రారంభించబోయే పార్టీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల కోసం పని చేసే స్వచ్ఛమైన ప్రాంతీయ పార్టీ అవసరం ఇప్పుడు తెలంగాణకు ఉందని అన్నారు.

## అది రాజకీయ ప్రతీకారమే.. కోర్టు తీర్పు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక



కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ తీర్పును ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా అభివర్ణించారు. తాజాగా సబిత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతో, అధికార అహంకారంతో అక్రమ కేసులు పెడుతోందని, హైకోర్టు తీర్పుతో న్యాయం ఎటువైపు ఉందో స్పష్టమైందని

- మిగతా 2లో...

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

**2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు**

**ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు**



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2011లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. నాడు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో వీరికి ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం వారిపై నమోదైన కేసులను కొట్టివేసింది.

# శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. రేవంత్ సర్కార్ చేసిన హత్య: కేటీఆర్

- మృతి చెందిన శంకర్ గౌడ్
- పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు అనుమతించకపోవడం దుర్మార్గమన్న కేటీఆర్
- అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్



నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన 'హత్య' అని ఆయన అన్నారు. శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా కార్మిక నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
కుటుంబ పెద్దను కోల్పోయిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్యాయత్నం చేయడం తెలంగాణ చరిత్రలో ఒక 'చీకటి రోజు' అని, అయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, ప్రభుత్వ మెడలు వంచి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు.

## నేను బీజేపీలో చేరడం లేదు: మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి

**బీజేపీ కార్యాలయానికి వెళ్లిన ప్రీతిరెడ్డి**

**బీజేపీ నేతలతో భేటీకి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టీకరణ**

**విద్యావేత్తను కాబట్టి అన్ని పార్టీలతో కలుస్తానన్న ప్రీతిరెడ్డి**



తాను బీజేపీలో చేరడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి వెల్లడించారు. ఈరోజు మధ్యాహ్నం ఆమె నాంపల్లిలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఆమె బీజేపీ కార్యాలయానికి వెళ్లడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఆమె పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారితో సమావేశమయ్యారు.
ఈ భేటీపై ఆమె మీడియాతో మాట్లాడుతూ, తమ భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టం చేశారు. తాను బీజేపీలో చేరడం లేదని స్పష్టం చేశారు. తాను విద్యావేత్తనని గుర్తుంచుకోవాలని అన్నారు. తాను అన్ని పార్టీలను కలుస్తానని అన్నారు. డిజిటల్ ఇండియా కోసం అన్ని పార్టీల నేతలను కలుస్తున్నట్లు ఆమె తెలిపారు. మల్లారెడ్డి యూనివర్సిటీలో ఏఐ క్యాంపస్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించినట్లు తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన శిక్షణ తరగతులు

**హైదరాబాద్** : శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల విద్యార్థులకు జిల్లా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సంక్షేమ వారోత్సవాలలో యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, వారిలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు.జిల్లాలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న మీరందరూ ఈ నైపుణ్య అవగాహన సదస్సులో 10వ తరగతి తర్వాత ఏది చదవాలి తొందరగా ఉపాధి కల్పించడానికి ఎలాంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలని పూర్తి సమాచారాలను ఇక్కడ మీకు అందించడం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో సిద్దిపేట, కుకునూరు పల్లి, దుబ్బాక లో ఐటిఐ లలో యువతకు ఉపాధి అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి కొత్త కోర్సులను తీసుకువచ్చింది కొత్తగా హుస్నాబాద్ లో సైతం ఐ టి ఐ సెంటర్ మంజూరు అయిందని వచ్చే అకడమిక్ ఇయర్ వరకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేరడం ద్వారా తక్కువ సమయంలో మంచి ఉపాధి పొందవచ్చని ఇందులో ఇంజనీరింగ్ వాళ్లకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలోను విద్యార్థులకు లభిస్తాయని సూచించారు.

10 వ తరగతి తర్వాత ఇంటర్ డిగ్రీ లాంటి కోర్సులు కాకుండా నైపుణ్య రంగంలో త్వరగా ఉపాధి కల్పించుకోవడం కోసం అనేక కోర్సులు ఉన్నాయని, ఉద్యోగ అవకాశాలు తోపాటు పై చదువులు చదువుకునేందుకు సైతం ఈ కార్యక్రమంలో క్లుప్తంగా తెలుసుకోవాలని సూచించారు.

టెక్నికల్ స్కిల్స్ నేర్చుకుని పట్టణాల్లో సైతం పలు కోర్సులు పూర్తిచేసి ఉపాధి పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, డిడబ్ల్యుఓ శారద, డిబిసిడిఓ సయ్యద్ రఫీ, డిఎస్సీడిఓ హమీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి విజయ్ భార్గవ్, ఇర్కోడ్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రామానుజ, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## అది రాజకీయ ప్రతీకారమే.. కోర్టు తీర్పు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

ఆమె పేర్కొన్నారు. కేసీఆర్ తప్పు చేయలేదని ఈ తీర్పుతో రుజువైందని అన్నారు.

రైతుల కోసమే కేసీఆర్ కాళేశ్వరం లాంటి మహా ప్రాజెక్టును నిర్మించారని, కానీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును బలహీనపరచాలని చూస్తోందని ఆరోపించారు. విపక్షాలపై చిల్లర కేసులు పెట్టడం మానుకుని, ప్రాజెక్టులో ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిచేసి రైతులకు నీరందించడంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు బీజేపీ నాయకుల ధర్నా

**వికారాబాద్** : వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై ధర్నా నిర్వహించారు. శంకర్ గౌడ్ మృతి ఆత్మహత్య కాదు, ప్రభుత్వ హత్య అని ఆరోపిస్తూ ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఆర్టీసీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

**హైదరాబాద్** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముషీరాబాద్ ఆర్టీసీ డిపో ముందు నిరసన తెలిపారు. అయన మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయ సమ్మతమైంది.. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకండని అన్నారు. యావత్ సమాజం, అన్ని రాజకీయ పక్షాలు, ప్రజలు ఆర్టీసీ కార్మికులకు అండగా ఉన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలి. శంకర్ గౌడ్ ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య. అని అన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం. చాలా రాష్ట్రాల్లో ఇది జరిగింది. శంకర్ గౌడ్ ఆత్మబలిదానం తరువాత ప్రభుత్వంలో చలనం రావాలి. కార్మికులు తొందరపాటు చర్యలకు పాల్పడవద్దు. పోరాడి డిమాండ్లు సాధించుకుందాం. మీకు అండగా గతంలో ఉన్నాం. ఇప్పుడు ఉంటాం. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఒక్కటి కూడా నిరవేర్చలేదు. శంకర్ గౌడ్ మరణానికి ప్రభుత్వమే కారణం. చర్చలు జరగాలి. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం చేయాలి. ఉద్యోగులు చాలా ఆవేదనలో ఉన్నారు. పక్క రాష్ట్రంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకముందు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకలా ప్రవర్తిస్తే ఎలా అని ప్రశ్నించారు.

## పోలీసుల ముందే గంజాయి బ్యాచ్ హల్ చల్

**మేడ్చల్** : మేడిపల్లి పిఎస్ పరిధి బోడుప్పల్ కమాన్ వద్ద గంజాయి బ్యాచ్ హల్చల్ చేసింది. గురువారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు బోడుప్పల్ కమాన్ వద్ద నుండి వెళ్తున్నవారిని అడ్డుకొని బెదిరింపులకు పాల్పడుతూ గొడవలకు దిగుతున్నారు. పోలీసులు సమాచారం తెలిసి వచ్చినా గంజాయి బ్యాచ్ బయపడలేదు. వారికి నచ్చచెప్పేందుకు చూసిన పోలీసుల పైకి తిరుగుబాటు చేశారు. మేడిపల్లి పిఎస్ పరిధిలో అనేక ప్రాంతాలలో ఇలాంటి గంజాయి గ్యాంగ్ లు ఉన్నాయని, గంజాయి గ్యాంగ్ పోకిరీల ఆగడాలను కట్టడిచేయాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

## జీడిమెట్ల డిపో ముందు ధర్నా

**మేడ్చల్** : జీడిమెట్ల బస్ డిపో ముందు ఆర్.టిసి కార్మికులు తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద, బిఆర్ఎస్ నేతలతో కలిసి సంఘీభావం ప్రకటించి, ప్రభుత్వ మొండి వైఖరీ తో ఆత్మహత్య చేసుకున్న ఆర్టిసి డ్రైవర్ శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించి మౌనం పాటించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.టిసి డిమాండ్ లు న్యాయమైన డిమాండ్లు అన్నారు .. గత ప్రభుత్వ హయంలో బిఆర్ఎస్ పార్టీ సియం కేసిఆర్ ఆర్.టిసి ని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ గెజిట్ ను రీలీజ్ చేశారని, కానీ ఇప్పటి కాంగ్రెస్ రేవంత్ సర్కార్ =జ అమలు ప్రక్రియను కావాలనే నిర్లక్ష్యం చేస్తూ కార్మిక,కర్షకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు..గతంలో రేవంత్ రెడ్డి ఆర్టిసి అంశంలో డిజిల్ పై జిఎస్టీ ఎత్తివేస్తేనే సంవత్సరానికి700 కోట్ల లాభం చేకూరుతుందని చెప్పి దాని అమలును అడ్డుకుని ఆర్టిస్టు కార్మికులతో,కుటుంబాలతో ఆడుకుంటూ ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.. రాష్ట్రంలో ఆర్.టిసి కార్మికులు,ప్రభుత్వ ఉద్యోగులు,రైతులు,మహిళలు, యువత ఇలా ఏ ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం పట్ల సంతోషంగా లేరన్నారు.. ఇవ్వాల్సిన బకాయిలు అడిగితే మీరు పీక్కుతిన్న నా దగ్గర ఒక్క రుపాయి లేదని అబద్ధాలు మాటలతో కాలం వెల్లదీస్తూ, హైదరాబాద్ లో లేని నగరం సృష్టించేందుకు వేలకోట్లు,మూసి ప్రక్షాళన పేరిట 1.50లక్షల కోట్లు వెచ్చిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు..కాంగ్రెస్ సర్కార్ లో రేవంత్ రెడ్డి తన సీటు కాపాడుకునేందుకు ఇప్పటికే 70సార్లు ఢిల్లీకి మూటాలు మోస్తూ తన సియం సీటును కాపాడుకుంటూ తను మోజుపడ్డ మిస్ యూనివర్స్ అందాల పోటీలు,తన మోజు తీర్చుకునేందుకు మెస్సీతో కలిసి ఆడే ఫుట్ బాల్ ఆటలకు 100ల కోట్లు వెచ్చిస్తున్నారే తప్ప కార్మికులు,కర్షకులు,రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని విమర్శించారు.. ఏదేమైనా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో సియం హోదాలో ఘోరంగా విఫలమైన సియం గా అఫఖ్యాతిని మూటగట్టుకున్నాడు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు..

## దిల్ సుఖ్ నగర్ డిపో వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్** : దిల్ సుఖ్ నగర్ డిపో ముందు ఉద్రిక్తత నెలకొంది. ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించేందుకు వచ్చిన ఆర్టీసి కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. డిపో ముందే చేస్తామని కార్మికులు. రోడ్ పక్కకు చేసుకోవాలని పోలీసులు పట్టు పట్టారు. దాంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె పై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

- డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- ఆత్మహత్యలు వద్దు.. పోరాడి సాధించుకుందాం
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- కార్మికుల సమ్మెకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో




**హనుమకొండ** : ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని,సమ్మె పై మొండి వైఖరి వీడాలని,ఈ విషయంలో సమ్మెపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు హనుమకొండలోని కాళోజి సెంటర్ లో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన రెండు వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. కార్మికుల ఐక్య పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యం అని, సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రైవేటు డ్రైవర్ల ప్రయోగం ప్రజల ప్రాణాలతో చెలగాటమేనని, సమ్మెను అణచివేసేందుకు ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్న ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని అన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగ భద్రత, వేతన సవరణ, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ చేశారు గత ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, అదేవిధంగా ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆర్టిసి కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు

పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్ ఎ స్టాలిన్, వుట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, ఎదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, వేల్పుల సారంగపాణి, గుంటి రాజేందర్, అలువాల రాజు, పొనుగోటి రామ్ గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మామునూరి దామోదర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీ ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్ కార్యక్రమంలో సినీనటి లయ సందడి

**హైదరాబాద్** : పంజాగుట్ట టూరిజం ప్లాజా లో నిర్వహించిన జూబ్లీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ . "జూబ్లీ ఫోరెమా 7" కార్యక్రమం సినీనటి లయ హాజరుతో మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. సంస్థ వ్యవస్థాపకులు కీర్తిశేషులు జయకృష్ణ గారి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయ, మొదటి మరియు రెండవ సంవత్సరం డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అంతేకాకుండా, ఆమె స్వయంగా ర్యాంప్ వాక్ చేసి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా లయ మాట్లాడుతూ, "మనిషి మాట్లాడకముందే అతని డ్రెస్సింగ్ స్టైల్ అతని వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది. ప్రతి డ్రెస్ ఒక ఎమోషన్‌ను మోస్తుంది. అలాంటి సృజనాత్మకతతో ముందుకు వస్తున్న విద్యార్థులు నిజంగా అదృష్టవంతులు" అని అన్నారు.కార్యక్రమంలో జూబ్లీ విద్యార్థులు రూపొందించిన వినూత్న డిజైన్లతో ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ప్రముఖ మోడల్స్ ఆ డిజైన్లను ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

అదేవిధంగా, విజయవాడలో జూబ్లీ ఇన్స్టిట్యూట్ కొత్త బ్రాంచ్‌ను లయ మరియు వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మేఘన అధ్యక్షత వహించగా, విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మొత్తం కార్యక్రమం వినూత్నంగా, ఆదర్శప్రాయంగా సాగి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

# రైతులను మరోసారి మోసగించకండి: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట:** కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు ల పై చిన్న చూపు తగదు

గురువారం కురిసిన అకాల వర్షాల కు నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి. జిల్లా కలెక్టర్, జిల్లా నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. గురువారం వడగండ్ల వర్షాల కు పంట నష్టం పై ప్రభుత్వం కు నివేదిక పంపాలని అధికారులకు ఆదేశించిన హరీష్ రావు. రైతు బందు ఇవ్వక,పంట నష్టం పరిహారం ఇవ్వక అన్నదాత లను ఆగం చేస్తున్న ప్రభుత్వం గతం లో ముగ్గురు మంత్రులు వచ్చి దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన నేటి వరకు ఒక్క రూపాయి పరిహారం అందించలేదు, ఐదు విడుతల్లో పంట నష్ట పరిహారం ఇవ్వకుండా రైతు లకు తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.బడ్జెట్ లో పెట్టి పంట బీమా ఇవ్వకుండా రైతు లను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది.ఇప్పటికి వడగండ్ల వానలతో ఐదు సార్లు,ఒక సారి తుఫాన్ తో పంట నష్టం జరిగింది ఆరు విడుతల్లో పంట నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూడటం పై మండిపడ్డ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.రైతులు అధైర్య పడొద్దు..మీకు అండగా నేను ఉన్న గురువారం కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన లతో జరిగిన పంట నష్టం పై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. అన్నదాతలు ఆందోళన చెందొద్దు అధైర్య పడొద్దని రైతులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్, జిల్లా మరియు నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సిద్దిపేట అర్బన్ మండలం లో ఎక్కువ నష్టం జరిగిందని తన ద్రుష్టి కి వచ్చిందని, సిద్దిపేట నియోజకవర్గం ఎక్కడెక్కడ పంట నష్టం జరిగిందో అయ గ్రామాల్లో క్షేత్ర స్థాయి లో నష్ట పోయిన



పంటను పరిశీలించి ప్రభుతత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేల పాలయిందని రైతు లు ఆందోళన లో ఉన్నారని రైతు లను అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## కార్మిక హక్కుల పోరాట యోధుడు సంజయ్ సింగ్వి

- మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి



**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక ఏప్రిల్ 24 (మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్)**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ అఖిలభారత కార్యదర్శి సంజయ్ సింగ్ వి కార్మిక హక్కుల పోరాట యోధుడు అని ఆ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సంజయ్ సింగ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుంగా పూలే విగ్రహాశీ వద్ద ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు . అనంతరం రవి మాట్లాడుతూ బొంబాయి నగరంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ఉన్నత చదువులు చదివి సుప్రీం కోర్టు లాయర్ గా ఎదిగారని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు,పని గంటల అమలు, యూనియన్ ఏర్పాటులాంటి అన్నో కేసులు సుప్రీంకోర్టులో వాదించి కార్మిక అనుకూల తీర్పులు రావటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఆయన హమాలీ మున్సిపల్, బొగ్గు గనులు హార్బర్స్ వర్కర్,చేనేత వర్కర్స్ యూనియన్, దేవాలయాల క్లీనింగ్ వర్కర్స్ యూనియన్, జూట్ మిల్ వర్కర్స్ యూనియన్, అస్సాం టీ తోటల కూలీల యూనియన్,ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ సంఘాలు ఏర్పాటుచేసి వాటికి గౌరవ అధ్యక్షుడిగా కొనసాగినారు.అన్ని వర్గాల కార్మికు హక్కుల కోసం నిరంతరం పోరాడాడని అన్నారు. బొంబాయి, కలకత్తా, చెన్నై,ఢిల్లీ,అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, రాంచి, రాయపూర్,బిలయి,అస్సాం లాంటి నగరాలలో కార్మికుల తో యూనియన్లను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారని గుర్తుకు చేశారు. గత సంవత్సరం క్యాన్సర్ క్యాన్సర్ బారిన పడ్డ సింగ్వి మన నుండి భౌతికంగా దూరమయ్యారని,ఆయన ఆశయాలను సాధించడానికి కార్మికుల హక్కులను కాపాడటానికి ఆయన మార్గంలో నడవాలని కోరారు.ఆయన స్ఫూర్తితో పోరాడాలని అదే ఆయనకు నిజమైన నివాళి అని రవి కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో ־బఎఱ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న, బైరి శ్రీనివాస్, మాచర్ల మురళి తో పాటుగా వెంకన్న, జగన్, యాకయ్య, లక్మి, యకమ్మ, మల్లమ్మ యాకలక్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## దత్త సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మండల కృష్ణవేణి కి శ్రీ సాయి విద్యా భారతి ఉత్తమ జాతీయ సేవా పురస్కారాన్ని అందజేసిన జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ





**న్యూస్ ఇండియా** పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణములోని ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోజు గురు నక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం నుంచి శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేక అర్చన పూజా కార్యక్రమాలు జరిగినాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి యాలకుల దండలు సమర్పించారు. అనంతరం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మండవ కృష్ణవేణి శ్రీ దత్త సాయి కి ప్రత్యేక పూజలు జరిపినారు, దాతల సహకారంతో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ పూసపాటి బాలాజీ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మండల కృష్ణవేణి కి శ్రీ సాయి విద్యా భారతి ఉత్తమ జాతీయ సేవా పురస్కారమును అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరములుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దుతూ సమాజానికి దేశభక్తి పరులైన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ప్రత్యేక కృషి చేశారని, ఆమె దగ్గర చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. సేవకులు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశామని ట్రస్ట్ చైర్మన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పట్టణ పుర ప్రముఖులు అయినవోలు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు శాశ్వత పరిష్కారం కావాలి

- ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు
- శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం బాధాకరం
- ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం స్పందించాలి
- ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి రంగయ్య



**కొత్తగూడెం (న్యూస్ ఇండియా ప్రతినిధి) ఏప్రిల్ 24 :** సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడటం అత్యంత బాధాకరం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కొత్తగూడెం బస్టాండ్ ఎదుట రెండోవరోజు చేస్తున్న శాంతియుత ధర్నాలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని గత రెండు రోజులుగా డిపో ఎదుట నిలబడి శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని,వీరి పోరాటానికి మద్దతుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె చేస్తున్నటువంటి ఆర్టీసీ కార్మికులు మనోవేదనకు గురై మనస్తాపం చెందుతున్నారన్నారు. ప్రభుత్వం ఆలోచించి త్వరితగతిన వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో గొప్ప పోరాటాలు చూసామని, తెలంగాణ సాయుధ పోరాటం ఒకటి పోరాటాలతో తెలంగాణ సాధించుకున్నదన్నారు. తిరిగి సమస్యలతో ఆత్మబలిదానాల కోసం కాదు అని పేర్కొన్నారు. కార్మిక సోదరులారా దయచేసి ఏ ఒక్కరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 12 ఏరియాలో ఆర్టీసీ కార్మికులకు నిలుస్తామని, ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,నాయకులు కత్తెర్ల రాములు,గాంధీ, మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఆరవ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



**వరంగల్ సిటీ బ్యూరో న్యూస్ ఇండియా ప్రతినిధి. (రవీందర్)**శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో అరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి గం॥ 4-00లకు నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు: స్థానార్చన జరిపి ఉదయం అమ్మవారికి వల్లకీ సేవ, సాయంకాలం శేషవాహన సేవ పై అమ్మవారికి ఊరేగింపు జరిపారు. పల్లకిలో సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి సమస్త భోగాలు సమకూరుతాయి. ప్రజలు వారికి బ్రహ్మరథం పడతారు. శేషవాహనంపై సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి కుండలినీ శక్తి జాగృతమై సకల సిద్ధులు సమకూరుతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

ఈ రోజు విద్యారణ్య జయంతి ని పురస్కరించుకొని భద్రకాళీ దేవస్థానం ప్రధాన రహదారి కూడలిలోని విద్యారణ్యుల విగ్రహానికి పుష్పమాల సమర్పించి విద్యారణ్య ఉత్సవాలను ప్రారంభించారు. మాలిక్ ఖాఫర్ దండయాత్రలో కాకతీయ సామ్రాజ్యం చిన్నాభిన్నమై సనాతన ధర్మం దేశంలో పతనావస్థకు చేరుకున్న తరుణంలో విద్యారణ్యుడు ప్రజలను జాగరూకులను చేసి వెన్నుతట్టి హరిహర బుక్కరాయల ద్వారా అనెగొంది వద్ద విజయనగర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన హైందవ సాంస్కృతిక పునరుజ్జీవన నిర్మాణకర్త శ్రీ విద్యారణ్యులు. ఇతను వరంగల్ వాసి కావడం గర్వకారణం. నాలుగు వేదాలకు భాష్యాలు రాసి వేద విజ్ఞానాన్ని ప్రజల ముంగిటకు తెచ్చి సకల జనులు దక్షిణా పథం మొదలుకొని సమస్త భారతావనిలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా బాటలు వేసిన మహనీయులు శ్రీ విద్యారణ్యులు. దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీ శారదా పీఠాన్ని శృంగేరీ మహాసంస్థానంగా తీర్చిదిద్ది ధర్మసంస్థాపనలో శృంగేరీ పీఠాన్ని మకుటాయమానంగా చేసిన మహాఘనుడు శృంగేరీ 12వ పీఠాధిపతులు శ్రీ విద్యారణ్యులు.

ఈ రోజు బ్రహ్మోత్సవములకు కమ్మసేవా సంఘం, వరంగల్ వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ రోజు బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న కమ్మసేవా సంఘం ప్రముఖులలో అధ్యక్షులు శ్రీ రావిపాటి వెంకటేశ్వర్రావు అధ్వర్యవమున ముఖ్య అతిథులుగా ధర్మకర్త శ్రీమతి నార్ల సుగుణ, డా॥ పాతూరి విష్ణుప్రియారావు- డా॥ ఉషబాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గంగవరపు శ్రీ రామకృష్ణ ప్రసాద్, పూర్వ అధ్యక్షులు శ్రీ మందటి కోటేశ్వరరావు, మండపల్లి కిష్టయ్య, ఉపాధ్యక్షులు కాపా వెంకటేశ్వర్లు, త్రిపురనేని సుబ్రహ్మణ్యం, పూనాటి హరిబాబు, యలమంచిలి వెంకట కృష్ణారావు, బండ్ల రవీంద్రబాబు, కొల్లి అనిల్ కుమార్, ఉమినేని శ్యాం, ధనేకుల రాంబాబు, శ్రీధర్, గూడవల్లి శ్రీహరి, భవాని, పూనాటి గాంధీ, పోటు రమణయ్య, గల్లా కొండలరావు, కూండ్ల చంద్రశేఖర్, మలినేని కృష్ణ, శ్రీమతి కిరణ్మయి, ముప్పసాని విజయలక్ష్మి, బండ్ల రత్నకుమారి, వెల్లంకి మాధురి, శాఖమూరి పద్మజ, కొల్లి సౌజన్య తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం కమ్మసేవా సంఘం వారు నిర్వహించిన రుచికరమైన అన్నప్రసాద వితరణ భక్తుల ప్రశంసలకు పాత్రమయ్యింది.

సాయంకాలం అమ్మవారి శేషవాహన సేవ కురమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ మరుపల్లి రవి అధ్వర్యంలో నిర్వహించబడింది.

# రైతుకు కష్టముంటే... హెరిటేజ్ మీ ఇంటికే!




**రీజినల్ మేనేజర్ తులసి నాయుడు**

**అచ్యుతాపురం, న్యూస్ ఇండియా :**రైతు కష్టాల్లో ఉంటే వెంటనే అండగా నిలిచే సంస్థగా హెరిటేజ్ నిలుస్తోందని రీజనల్ మేనేజర్ తులసినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం యర్రవరం గ్రామంలో స్థానిక డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషుతో కలిసి పర్యటించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన పాడి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. హెరిటేజ్ పాలు సరపర చేస్తున్న పాడి రైతు అప్పికొండ బాబురావు ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చే ధైర్యం చెప్పారు. ఆయన భార్య సన్యాసమ్మకి రూ.50 వేలు చెక్కును అందించారు.

ఈ సందర్భంగా తులసినాయుడు మాట్లాడుతూ హెరిటేజ్ ద్వారా ఉపాధి పొందుతున్న పాడి రైతులను అభినందించారు. పాలు ఉత్పత్తి చేసే రైతులకు మార్కెట్, స్థిరమైన ఆదాయం కల్పిస్తూ హెరిటేజ్ ఒక భరోసా వేదికగా మారిందన్నారు. రైతు కుటుంబాలకు కష్టకాలంలో తోడుగా నిలవడం హెరిటేజ్ బాధ్యతగా భావిస్తుందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ హెరిటేజ్ తమకు ఒక వరంలా మారిందని పేర్కొన్నారు. పాలకు సరైన ధర, సమయానికి చెల్లింపులు అందిస్తూ తమ జీవనోపాధిని బలపరుస్తోందన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు కూడా సంస్థ అండగా నిలవడం తమకు నమ్మకాన్ని ఇస్తోందని చెప్పారు. స్థానిక డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తూ, పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రైతుల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలో అన్ని డెయిరీ కంటే హెరిటేజ్ రైతులకు అధిక ధర చెల్లిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు, సహజ మరణానికి 50 వేలు అందించి రైతులకు హెరిటేజ్ అండగా ఉంటుందని తెలిపారు. హెరిటేజ్ కు అధిక పాలు అందించిన ఏ సాయి కోటి, కే నాగేశ్వరరావు, రమణాజీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాము, గోవింద్, నాగేశ్వరరావు, వెంకటి, రమణ, సత్తిబాబు, అచ్చం నాయుడు, మంగ తదితరులు పాల్గొన్నారు.

## ఖు= ను కలిసిన విద్యార్థి నేత పస్తం అనిల్



**న్యూస్ ఇండియా ప్రతినిధి.** ఈరోజు హైదరాబాద్ లోని నందినగర్ ఖజ= గారి నివాసం లో ఖు= గారిని కలసి నాయకుడు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల గురుంచి మరియు ఇంటగ్రాటెడ్ స్కూల్ నిర్వహించడం జాప్యం చేస్తున్న ప్రభుత్వం ను ఏండా కడుతున్నాము అని తెలియజేయడం జరిగింది

## తెలంగాణ ఎస్సీ అండ్ ఎస్టీ జిల్లా అధ్యక్షులు గా ఏంఆర్ రవిందర్ సెక్రటరీ బోట్ల రాజేశ్వర్

- భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా బాలెంల దుర్గయ్య సెక్రటరీ కే యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక



**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక ఏప్రిల్ 24. అడ్డగూడూర్ మండల రిపోర్టర్.** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ దగ్గర అచ్యుత్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆయనతో పాటు టీజీస్పడీసీల్ కంపెనీ సెక్రటరీ ఎస్.రాములు ట్రాన్స్కో ప్రెసిడెంట్ పి రాజనర్సు, సరూర్ నగర్ ప్రెసిడెంట్ పి రవీందర్ హప్సిగూడ సర్కిల్ ప్రెసిడెంట్ ఇ జనార్ధన్ భువనగిరి ఏఇ సాయి కృష్ణ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా మరియు భువనగిరి డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ కార్మికుల పక్షపాతిగా పనిచేస్తూ ట్రేడ్ యూనియన్లకు దీటుగా కార్మికుల సమస్యలపై పోరాడుతుందని గుర్తు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎంఆర్ రవీందర్ జిల్లా సెక్రెటరీగా బొట్ల రాజేశ్వర్ చీఫ్ అడ్వైజర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే నరసింహ వైస్ ప్రెసిడెంట్లుగా వంగాల మల్లేష్, చీఫ్ అడ్వైజర్ పాపులు ఆడెపు శ్రీకాంత్ అసిస్టెంట్ సెక్రెటరీగా నల్ల మహేష్ జిల్లా సలహాదారు పాపులు తదితరులను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు..

భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా బాలెంల దుర్గయ్య, డివిజన్ సెక్రెటరీగా కందుకూరు యాదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్,వైస్ ప్రెసిడెంట్ పొడిచేటి మహేష్, గోవర్ధన్ బద్దుల శివ తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది.

# వ్యవసాయం సంక్షోభంలో లేదు రైతు సంక్షోభంలో ఉన్నాడు

- సామ్రాజ్యవాద అనుకూల ఒప్పందాలతో తీవ్ర నష్టం
- కార్పొరేట్ల కోసమే బీజేపీ ఒడంబడికలు
- అమెరికాతో ఒప్పందాన్ని తిప్పికొట్టకపోతే రైతులు ఆత్మహత్యల పాలే..!
- ట్రంప్ ఏకపక్ష ఒడంబడికను మోడీ విజయంగా పేర్కొనటం విడ్డూరం
- ఉత్పత్తిదారులకు నష్టంచేసే ఒప్పందాలను ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలి
- తెలంగాణ రైతుసంఘం 3వ మహాసభ సెమినార్లో ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్



**భద్రాద్రి కొత్తగూడెం(న్యూస్ ఇండియా ప్రతినిధి నరేష్) ఏప్రిల్ 24:** సామ్రాజ్యవాద అనుకూల ఒప్పందాలు భారతదేశంలో ఉత్పత్తిదారులు, రైతులకు తీరని నష్టమని ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ పేర్కొన్నారు. ఐక్య పోరాటాలతో ఈ ఒడంబడికలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకించకపోతే రైతులు ఆత్మహత్యల పాలుకాక తప్పదని హెచ్చరించారు. కార్పొరేట్ల కోసమే బీజేపీ ఈ డీల్స్ చేసుకుంటోందని తెలిపారు. కొత్తగూడెంలోని సామినేని రామారావు నగర్, కాసాని ఐలయ్య ప్రాంగణంలో కొనసాగుతున్న తెలంగాణ రైతుసంఘం మూడో మహాసభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ అధ్యక్షతన మహాసభలో భాగంగా శుక్రవారం రెండోరోజు ఏర్పాటు చేసిన 'భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలు – వ్యవసాయరంగంపై ప్రభావం' సెమినార్ లో విజూకృష్ణన్ మాట్లాడుతూ... 1936లో ఏఐకేఎస్ ఏర్పడినప్పుడు ఏ సామ్రాజ్యవాదంపై పోరాడమో... ఇప్పుడు అదే పరిస్థితి దేశంలో ఉందని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూలసంస్థ నాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి మద్దతు ఇచ్చిందన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా అమెరికా–బ్రిటన్ ఒప్పందాలు ఉత్పత్తిదారులు, రైతుల ప్రయోజనాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ట్రంప్ ఏకపక్షంగా ఒడంబడిక ప్రకటించిన వెంటనే నరేంద్రమోడీ ఎక్స్ లో విజయం సాధించినట్లు ప్రకటించటం విడ్డూరమన్నారు. ఏ రకంగా విజయం సాధించినట్లో తెలపాలని ప్రశ్నించారు. మనదేశ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేస్తే 18శాతం పన్ను వేస్తున్నందుకా..?! 'అమెరికా ఉత్పత్తులు భారతదేశం సున్నా పన్నుతో దిగుమతి చేసుకుంటున్నందుకా?! అని నిలదీశారు. ఈ ఒడంబడికపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ ఈ ఒప్పందంలో వ్యవసాయ ఉత్పత్తులు లేవని పార్లమెంట్లో ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. అమెరికాలో ఉత్పాదకత, సబ్సిడీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఆ దేశంలో ఏటా ఒక్కో రైతుకు సగటున రూ.20 లక్షలకు పైగా సబ్సిడీలు లభిస్తుంటే మనదేశంలో సగటున రూ.34 వేలు మాత్రమే వస్తున్నట్లు చెప్పారు. యూరోపియన్ యూనియన్ లోనూ బడ్జెట్ లో వ్యవసాయ కేటాయింపులు చాలా ఎక్కువ అన్నారు. ఈ ఏడాది మన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి రూ.1.37 లక్షల కోట్లు కేటాయించారని, ఇదీ మొత్తం బడ్జెట్లో 2.5% మాత్రమేనని తెలిపారు. విదేశీ ఒప్పందాలతో భారతీయ రైతులకు తీరని నష్టమని విజు కృష్ణన్ అన్నారు. శ్రీలంక లాంటి చిన్నదేశంతో రబ్బర్, ఇతర ఉత్పత్తుల విషయమై ఒప్పందం చేసుకున్నప్పుడు కేరళ తదితర రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగిన విషయాన్ని ప్రస్తావించారు. బ్రిటన్, న్యూజిలాండ్ నుంచి మనదేశానికి వ్యవసాయ ఉత్పత్తులు వస్తే చిన్నసన్నకారు రైతులు దెబ్బతినే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పత్తిపై ఉన్న 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేస్తే 200 శాతం అదనంగా 40 లక్షల బేళ్ల పత్తి వచ్చిందన్నారు. దీనివల్ల భారత రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. సోయాబీన్, మొక్కజొన్న మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకుంటున్న పరిస్థితి ఉందన్నారు. మొక్కజొన్నలు క్వింటాకు రూ.2,400 మద్దతు ధర ఉంటే రూ.1700 కూడా రావట్లేదని తెలిపారు. న్యూజిలాండ్ నుంచి పాల ఉ త్పత్తులు వస్తే పాడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. పాల ఉత్పత్తి దేశాలు కేవలం 6శాతం మాత్రమే వారి స్వీయ అవసరాలకు వాడుతున్నాయని, మిగతా పాడినంతా మనదేశానికి పంపితే రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. తెలంగాణ నుంచి మామిడిని ఎగుమతి చేస్తామని, మామిడితో పాటు బాదం, వాల్ నట్స్, యాపిల్ వంటివన్నీ ఈ ఒప్పందం కారణంగా దిగుమతి అవుతాయన్నారు. అందుకే గతంలో మూడు వ్యవసాయ నల్ల చట్టాలు వచ్చినప్పుడు 13 నెలల పాటు 736 మంది రైతులు ప్రాణాలు బలిపెట్టి ఆ చట్టాలను తిప్పికొట్టారన్నారు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీల కోసం మన భారత ప్రభుత్వం ఆ ఒప్పందాలను చేసుకుంటుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా మహారాష్ట్రలోని విదర్భా వెళ్లి పరిశీలన చేస్తే ఇటీవలికాలంలో వెయ్యి మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడైందన్నారు. సామ్రాజ్యవాదానికి అనుకూలంగా పాలకులు ఇటువంటి ఒడంబడికలు, నిర్ణయాలు తీసుకుంటే రైతులు ఆత్మహత్యల పాలుకాక తప్పదని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, సెంట్రల్ కార్మికసంఘాలు, వ్యవసాయ కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మేధావులను కలుపుకొని చంపారన్ తరహా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పంటమార్పిడి ఉద్యమంలా సాగాలి
ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి
రైతుల మేలు కోసం ప్రభుత్వాలు మెరుగైన విధానాలు తీసుకురావాలి
ఈ మహోద్యమంలో రైతుసంఘాలూ పాలు పంచుకోవాలి
అధిక రసాయనాల వాడకం వల్ల మానవాళి మనుగడకే ప్రమాదం
లి వ్యవసాయం సంక్షోభంలో లేదు... సంక్షోభంలో ఉన్నది రైతు మాత్రమే..లి
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ వీసీ అల్ట్రాస్ జానయ్య

రైతులు ఏండ్ల తరబడి ఒకే పంటలను సాగు చేస్తుండటం, దిగుబడి కోసం అధిక రసాయనాల వాడకం వల్ల మానవాళి మనుగడకే ప్రమాదం పొంచి ఉందనీ, ఈ నేపథ్యంలో పంటమార్పిడిని ఒక ఉద్యమంలా చేపట్టాలని రాష్ట్ర రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ఈ మహోద్యమంలో ప్రతి పౌరుడూ పాలుపంచుకోవాలనీ, రైతు సంఘాలు కూడా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సామినేని రామారావునగర్ లోని కాసాని అయిలయ్య ప్రాంగణంలో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు అధ్యక్షతన 'తెలంగాణలో పంట మార్పిడి– ప్రభుత్వాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. అందులో ముఖ్య వక్తగా పాల్గన్న జానయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నేటి వరకు మన దేశ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను సమగ్రంగా వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఆహార ధాన్యాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ఆనాటి యూఎస్ఎస్ఆర్ నేటి రష్యాను తొలి ప్రధాని మోడీ సందర్శించి వచ్చి పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించారని తెలిపారు. అందులో భాగంగానే సాగునీటి వనరులను ప్రజలకు అందుబాటులోకి తేవడం, ప్రాజెక్టులు కట్టడం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారని తెలిపారు. 1950 నుంచి 1991 వరకు వ్యవసాయరంగం బలోపేతంపై సమగ్ర విధానం ఉండేదని గుర్తుచేశారు. దాని ద్వారా మన దేశం ఆహారపంటల ఉత్పత్తిలో స్వయంసంవృద్ధి సాధించిందని తెలిపారు. సంస్కరణల అమలు తర్వాత ఎరువుల వాడకం, నూతన వంగడాలు, బీటీ విత్తనాల వాడకం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. సాంప్రదాయ విత్తనాల వాడకం, పంటల సాగు మరుగునపడిపోయిందన్నారు. దీంతో వ్యవసాయంలో సాగు ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గటం ప్రారంభమైందన్నారు. సంస్కరణల తర్వాత విద్య, వైద్య రంగాలు దాదాపు ప్రయివేటుపరం అయ్యాయన్నారు. రైతులు తమ కుటుంబ వైద్యం కోసం, పిల్లల చదువుల కోసం 60 నుంచి 70 శాతం ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి దుస్థితి వచ్చిందని తెలిపారు. తమ కాలంలో ఒకటో తరగతి నుంచి పీజీ వరకు ఉచిత విద్య ఉండేదని గుర్తుచేశారు. కుటుంబ ఆదాయం–ఖర్చుల మధ్య భారీ వ్యత్యాసాల వల్ల రైతులు క్రమంగా సంక్షోభంలోకి కూరుకుపోవడం మొదలైందన్నారు. దీంతో విధిగా రైతులు అప్పులు చేయడం మొదలుపెట్టారనీ, పంటలు పండక, వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి రావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి పోవాలని ఆకాంక్షించారు.

వరి, గోధుమ పంటలకు మాత్రమే అధిక సబ్సిడీలు, పథకాలు ఉండటం కూడా ఆ పంటల సాగువైపు రైతులు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. 30 ఏండ్ల కిందటి వరకు కూడా గ్రామాల్లో చిరుధాన్యాలు, పొద్దుతిరుగుడు, తదితర పంటలను విస్తారంగా పండిచేశారనీ, పంటలసాగులో సమతుల్యత ఉండేదని గుర్తుచేశారు. రైతులు ఒకే పంటను ఏండ్ల తరబడి సాగుచేయడం, ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ విపరీతంగా వాడటం వల్ల జీవవైవిధ్యంలోనూ మార్పులు వచ్చాయని తెలిపారు. గాలి, నేల, నీరు కాలుష్యం అయిపోయాయని వాపోయారు. గతంలో ప్రజల ఇండ్ల మధ్య ఊరపిచ్చుకలు, గువ్వలు, గోరెంకలు సందడి చేసేవానీ, పంటల సాగులో రసాయనాల వాడకం పెరిగిన తర్వాత అవి అంతరించిపోయే దశకు చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాదు రసాయన ఎరువులతో పండిన పంటలు తినడం వల్ల మనుషుల్లో సంతానలేమి సమస్యలు, క్యాన్సర్ వ్యాధులు, డయాబెటిస్, తదితర వ్యాధులు వస్తున్న విషయాలను కూలంకషంగా వివరించారు. ఇలాగే పరిస్థితి ఉంటే మనిషి మనుగడకే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. వ్యవసాయం ఇప్పటికీ, ఎప్పటికీ లాభసాటి రంగమేననీ, అయితే, రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడని నొక్కి చెప్పారు. ప్రభుత్వ విధానాల్లో సమతుల్యత లోపించడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రైతును గట్టెక్కించేందుకు పాలకులు వ్యవసాయ విధానంలో మార్పులు తేవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం పంటల మార్పిడిపై చేస్తున్న కృషిని వివరించారు. వరి, గోధుమ పంటల సాగు ద్వారా వచ్చే ఆదాయం ఇతర పంటల ద్వారా కూడా వస్తుందనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. రసాయన ఎరువులకు సబ్సిడీలు తగ్గించి, బయో ఫెర్టిలైజర్స్ ఎరువులపై సబ్సిడీలు ఇవ్వాలని సూచించారు. ప్రకృతి, ఆర్గానిక్ పద్ధతుల్లో సాగును ప్రోత్సహించాలన్నారు. రైతులు కూడా బ్లాక్స్, రెడ్ రైస్, పర్పుల్ రైస్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను సాగు చేస్తే కూడా అధిక ఆదాయం వస్తుందనే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వాలను కోరారు. రైతులకు పండించిన పంటకు సరైన ధర లభిస్తే పంటల మార్పిడి వైపు ఆలోచిస్తారని తెలిపారు.

రైతులకు తమ యూనివర్సిటీ ద్వారా విత్తనాలు అందజేస్తున్నామని జానయ్య వివరించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులు, వ్యవసాయ అధికారులతో టీమ్ లను ఏర్పాటు చేసి ఏప్రిల్ 20 నుంచి మే 20వరకు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతేడాది 35 వేల మందికి ఉ చితంగా విత్తనాలను అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ విత్తనాల సాగు ద్వారా వచ్చిన దిగుబడి మార్కెట్లో అమ్మొద్దనీ, వాటిని తిరిగి సహచర రైతులకు విత్తనాలుగా వాడేందుకు ఇవ్వాలని రైతులకు సూచించగా, 25 శాతం మంది రైతులు అమలు చేయడం గొప్ప విషయమని తెలిపారు. వాటిని నాలుగేండ్లు వరుసగా వాడితే రాష్ట్రమంతటా రైతుల పండించే పంటల నుంచే విత్తనాలను ఎంపిక చేసుకోవచ్చుననీ, ఒకసారి దిగుబడి వచ్చిన విత్తనాలను మూడు, నాలుగు పంటల వరకు వాడుకోవచ్చునని వివరించారు. దీని ద్వారా అధిక ధరకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన అవసరం రైతులకు ఉండదని చెప్పారు. ఈ ఏడాది తక్కువ ధరకు 1,40,000 వేల మంది రైతులకు విత్తనాలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 30 వేల మంది యువ రైతులను గుర్తించి సాయిల్ హెల్త్ టెస్టులపై అవగాహన కల్పిస్తున్న తీరును వివరించారు. ఒక్కో యువరైతు పది మంది రైతుల భూముల్లో సాయిల్ టెస్టులు చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతిమంగా రైతులు, ప్రజలు, ప్రతి ఒక్కరూ పూనుకుంటేనే పంటల మార్పిడిని విజయవంతంగా పూర్తిచేయగలుగుతామని తెలిపారు. ఈ సెమినార్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, సీనియర్ నేతలు సారంపల్లి మల్లారెడ్డి, జంగారెడ్డి, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, మహిళా రైతుల రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, రాష్ట్ర నాయకులు మూఢ శోభనా నాయక్, మచ్చా వెంకటేశ్వర్లు, నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి చెంప చెల్లుమనేలా హైకోర్టు తీర్పు.....

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి.....
### మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్..



తెలంగాణ రాష్ట్ర దురదృష్టం ఏంటంటే ఓటుకు నోటు దొంగనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి అవడం అని అడ్డగూడూర్ మండల కేంద్రములో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ లు అన్నారు. రేవంత్ రెడ్డి తప్పు చేసి జైలుకు పోయివచ్చినట్లు అందరు అలాగే తప్పు చేస్తారని భావించి నన్ను ఎలాగు జైలుకు పంపారో అలాగే కేసిఆర్, కేటిఆర్,హరీష్ రావులను ఎలాగైనా ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశంతో పదే పదే వారిపై తప్పుడు కేసులు పెడుతునాన ఇబ్బందులకు గురిచేస్తుంటే హైకోర్టు రేవంత్ రెడ్డికి చెంప చెల్లుమనేలా తీర్పును ఇచ్చిందని ఆయన అన్నారు. తెలంగాణ రైతన్నలు వరిసాగు కోసం పలుఇబ్బందులు పడుతుంటే నీళ్ళను వదలలేని నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. మనం 1000 నుండి 2000 వేల స్కోయర్ పీట్ల భవనం నిర్మిస్తే నే పిల్లర్లు ఒకటో రెండో కుంగుతాయని అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు 94 వేల కోట్లతో ప్రపంచంలోనే పెద్ద ఎత్తున మోటార్లు పెట్టిన రైతులకు మేలు చేసే మహోన్నతమైన కార్యక్రమం చేపట్టినప్పుడు అందులో రెండు పిల్లర్లు కుంగిపోతే ఇదే అదునుగా పదే పదే తప్పుడు ప్రచారాలు పాలనను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి అస్సలు తెలంగాణ ప్రజలకు అవసరం లేని విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాలాయాపన చేస్తూ రోజులు గడుపుతున్నారని ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నావని రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రైతులకు రైతు బంధు భరోసాను ఒక ఎకరం వరకే వేసి మోసం చేయడం ఎందుకు అర్హులందరికీ రైతు బంధును వెంటనే రైతుల అకౌంట్స్ లలో జారీచేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఈ అసత్య ఆరోపణలు చేయడం మానుకోని పాలనపై అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ చేసిన అభివృద్ధి పనులు ఏంటని ప్రశ్నించారు. అబద్దపు మోసాల హామీలు గత ప్రభుత్వంలో అభివృద్ధి చేసిన నాయకులపై బురద జల్లడం లాంటి పనికిమాలిన పనులు తప్పా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు ఏం లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్,మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్థన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,సర్పంచులు మందుల రేణుక కిరణ్,మాజీ కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని,బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్,ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,వెంపర్ల నర్సిరెడ్డి, జక్కుల రవి, జక్కుల యాదగిరి,దాసరి బాలరాజు,పిల్లి గంగయ్య,పోన్నాల నవీన్ కుమార్,చిప్పలపల్లి నరేందర్,గూడెపు పరమేష్,బాలెంల బాబురావు, పయ్యావుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం లేకుండా శంఖుస్థాపనపై రైతుల ఆగ్రహం!!



**అచ్యుతాపురం, న్యూస్ ఇండియా**రాంబిల్లి మండలంలోని పలు గ్రామాల్లో 320 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 6.5 గిగావాట్ల రెన్యూ సోలార్ ప్రాజెక్ట్కు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయడాన్ని రైతులు, సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు.? సుమారు 120 ఎకరాలకు పైగా సాగుభూములకు నష్టపరిహారం ఇంకా చెల్లించలేదని, కొబ్బరి, జీడి, మామిడి తదితర తోటలకు కూడా పరిహారం ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ శంఖుస్థాపన చేయడం సమంజసం కాదని ప్రశ్నించారు.?

ముందుగా రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి, అనంతరం మాత్రమే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. భూములు, ఇళ్లు, ఉపాధి కోల్పోయిన వారికి ఆర్ కార్డులు ఇచ్చి, కంపెనీలో శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

జూన్ నాటికి సుజల స్రవంతి ద్వారా నీరు అందిస్తామని చేసిన ప్రకటనపై కూడా సందేహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేని నేపథ్యంలో ఇది సాధ్యం కాదని పేర్కొన్నారు.

సుజల స్రవంతి ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ మార్చి, భూ సేకరణ చట్టాన్ని అమలు చేసి రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.?

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం. అప్పలరాజు, డి. వెంకన్న, ఆర్. రాము, జీ. దేముడునాయుడు, ఈ. నరసింహామూర్తి పాల్గొన్నారు.


న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# ఎడిటోరియల్

## దేశ విదేశాల్లో రాణించిన టంగుటూరి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్యకారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొందడానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె.టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు.ఆమె నవంబర్13,1925లో రాజమండ్రిలో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏటనుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయంలోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడంచేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూండడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనేవారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్తపోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్టదీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికాదేవిగా నాటకాల్లో నటించేది.లలిత గీతాలు యాభై, దేశభక్తిగీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి.నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలితగీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వలేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీకరించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది. పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకురాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్టావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో , వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువుగారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకురావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వుందోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూనివర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది. సూర్యకుమారి శ్రీ ఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది.ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళు లర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలలపాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంజర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యాసంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

# ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని శాసిస్తాయా!



ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి పెరిగిపోయిన తర్వాత రకరకాల ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యాన్ని శాసిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఒక హాట్ డాగ్ తింటే మనిషి ఆయుష్షు 36 నిమిషాలు తగ్గుతుందనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. వినడానికి ఇది కొంచెం ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ మిచిగాన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేసిన ఒక లోతైన అధ్యయనం ఈ సంచలన విషయాలను వెల్లడించింది. మన నోటికి రుచిగా అనిపించే జంక్?ఫుడ్? మన శరీరంలోని అంతర్గత వ్యవస్థను ఎలా దెబ్బతీస్తాయో తాజా పరిశోధన స్పష్టం చేస్తోంది. కేవలం భయం పుట్టించడం కోసమే కాకుండా మనం తీసుకునే ఆహారం పట్ల అవగాహన పెంచడానికి ఈ గణాంకాలు ఎంతగానో తోడ్పడతాయి. నేచర్ ఫుడ్ పత్రికలో ప్రచురితమైన ఈ పరిశోధన ప్రకారం హాట్ డాగ్స్, బేకన్ ఇంకా సాసేజ్ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలు ఆరోగ్యానికి అత్యంత హానికరమని తేలింది. వీటి తయారీలో రుచి కోసం ఇంకా ఎక్కువ కాలం నిల్వ ఉండటం కోసం సోడియం అంటే ఉప్పును, రకరకాల కొవ్వులను ఇంకా కొన్ని రకాల రసాయనాలను అధిక మొత్తంలో ఉపయోగిస్తారు. ఇవి రక్తపోటును పెంచడమే కాకుండా గుండె జబ్బులు, క్యాన్సర్ ఇంకా మధుమేహం వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పును వేగవంతం చేస్తాయి. ఒక హాట్ డాగ్ తిన్నప్పుడు శరీరానికి జరిగే నష్టాన్ని నిమిషాల్లో లెక్కిస్తే అది 36 నిమిషాల ఆయుష్షుతో సమానమని పరిశోధకులు అంచనా వేశారు. అంటే మనం తీసుకునే ప్రతి ఒక్క జంక్ ఫుడ్ ఐటమ్ మన జీవిత కాలాన్ని కొంచెం కొంచెంగా హరిస్తోందని దీని అర్థం. 36 నిమిషాలు అనేది వినడానికి భయంకరంగా ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ఒక హాట్ డాగ్ తిన్నంత మాత్రాన ఆయుష్షు తగ్గిపోదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కానీ ఇలాంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడం అలవాటుగా మారితే మాత్రం దీర్ఘకాలంలో కోలుకోలేని నష్టం జరుగుతుంది. ఒకవేళ హాట్ డాగ్ వంటి ఆహారం తీసుకున్నప్పుడు దానితో పాటు పండ్లు ఇంకా ఆకుకూరలు వంటి పీచు పదార్థం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే కొంతవరకు ఆ ప్రభావాన్ని తగ్గించవచ్చు. పీచు పదార్థం శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మనం ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో పోషకాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవడమే ఆరోగ్యకరమైన జీవితానికి అసలైన రహస్యం. ఈ అధ్యయనం మనల్ని భయపెట్టడానికి కాదు కానీ మన ప్లేట్ లో మనం ఏం వేసుకుంటున్నామో గమనించమని గుర్తు చేస్తోంది. కేవలం ఒక్క పూట భోజనం కంటే మనం నిరంతరం పాటించే ఆహారపు అలవాట్లే మన ఆయుష్షును నిర్ణయిస్తాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉంటూ ప్రకృతి సిద్ధంగా లభించే కూరగాయలు ఇంకా పండ్లకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కోల్పోయిన ఆయుష్షును మళ్ళీ తిరిగి పొందవచ్చు. ఆరోగ్యం అనేది మనం తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది కాబట్టి రుచి కంటే ఆరోగ్యానికే మొదటి స్థానం ఇవ్వాలి. సోషల్ మీడియాలో వచ్చే ఇటువంటి వార్తలను చూసి కంగారు పడకుండా మన జీవనశైలిని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టాలి. అప్పుడే మనం నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించగలం. మన ప్రాణం మన చేతుల్లోనే ఉందనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

# కొబ్బరినీరు తెగ తాగేస్తున్నారా?



దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్న వేళ, దాహార్తిని తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధమైన పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో కొబ్బరి నీరు వేసవిలో అత్యంత ప్రాచుర్యం పొందిన సూపర్‌డ్రింక్ గా మారింది. సహజ ఎలక్ట్రోలైట్స్, శరీరానికి తక్షణ శక్తినిచ్చే గుణాలు ఉండటంతో ఫిట్‌నెస్ ప్రేమికుల నుండి సామాన్యుల వరకు అందరూ దీనిని అమృతంలా భావిస్తారు. చక్కెరతో కూడిన సాఫ్ట్ డ్రింక్స్‌కు ప్రత్యామ్నాయంగా ఇది అత్యుత్తమ ఎంపిక అనడంలో సందేహం లేదు. కొబ్బరి నీటిలో సుమారు 95 శాతం నీటితో పాటు పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి సహాయపడతాయి. అయితే, అతిగా తాగడం వల్ల రక్తంలో పొటాషియం స్థాయిలు విపరీతంగా పెరిగి 'హైపర్‌కలేమియా' అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల కండరాల బలహీనత, గుండె కొట్టుకోవడంలో వేగం తగ్గడం లేదా పెరగడం వంటి అసమానతలు తలెత్తుతాయి. తీవ్రమైన సందర్భాల్లో ఇది గుండెపోటుకు కూడా దారితీయవచ్చు. అందుకే కొబ్బరి నీటిని మితంగా తీసుకోవడం ప్రాణావసరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం, సాధారణ మంచి నీరే ప్రాథమిక హైడ్రేషన్ మూలంగా ఉండాలి తప్ప, కేవలం ఎలక్ట్రోలైట్ పానీయాలపైనే ఆధారపడకూడదు. అయితే, సహజ సిద్ధమైనది కదా అని అమితంగా కొబ్బరి నీరు తాగడం వల్ల ఊహించని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలను కూడా మోతాదుకు మించి తీసుకుంటే అది విషంతో సమానమవుతుంది. కొబ్బరి నీటిలో ఉండే ఫర్మెంటబుల్ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల విరేచనాలు, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు ఇది సహజ విసర్జన కారకంగా పనిచేసి డీహైడ్రేషన్ ను తగ్గించడానికి బదులు మరింత పెంచుతుంది. అలాగే శరీరంలో పొటాషియం పెరిగి సోడియం తగ్గడం వల్ల తలనొప్పి, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా రక్తపోటు (బిపి) కోసం మందులు వాడేవారిలో ఇది రక్తపోటును అకస్మాత్తుగా తగ్గించి ప్రమాదకరంగా మారుతుంది. ఏది తిన్నా, తాగినా శరీరంలోని సహజ సమతుల్యత దెబ్బతినకుండా చూసుకోవడమే అసలైన ఆరోగ్యం. అందరికీ కొబ్బరి నీరు ఒకేలా పని చేయదు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు శరీరంలోని అధిక పొటాషియాన్ని బయటకు పంపలేవు, ఇది ప్రాణాంతకంగా మారవచ్చు. అలాగే డయాబెటిస్ ఉన్నవారు, గుండె వ్యాధిగ్రస్తులు, చిన్నపిల్లలు ఇంకా వృద్ధులు వైద్యుల సలహా మేరకే దీనిని తీసుకోవాలి. తీవ్రమైన డీహైడ్రేషన్ లేదా వడదెబ్బ తగిలిన పరిస్థితుల్లో కొబ్బరి నీటి కంటే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ మాత్రమే సమర్థవంతంగా పనిచేస్తుంది. కేవలం నేచురల్ డ్రింక్ అనే ముద్రతో దీనిని లీటర్ల కొద్దీ తాగడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ. సాధారణంగా ఆరోగ్యవంతులు రోజుకు ఒకటి లేదా రెండు గ్లాసుల కొబ్బరి నీరు తాగడం సురక్షితమని నిపుణులు సూచిస్తున్నారు. ఎండలో తిరిగినప్పుడు లేదా వ్యాయామం చేసినప్పుడు కలిగే అలసటను ఇది తక్షణమే తగ్గిస్తుంది. అయితే, తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో తాగకుండా గమనించుకోవాలి. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి మోతాదును నియంత్రించుకోవడం ఉత్తమం. మితంగా తీసుకుంటే కొబ్బరి నీరు నిజంగానే ఒక అద్భుతమైన వేసవి పానీయం. సరైన అవగాహనతో, సమతుల్యత పాటిస్తూ ఈ వేసవిని ఆరోగ్యంగా గడపండి.

# ఏ నూనె ఆరోగ్యానికి మంచిది?



మన వంటకాల్లో నూనె వాడకం రుచిని పెంచినప్పటికీ, అది మోతాదు మించితే ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది. ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 20 మిల్లీలీటర్లకు మించి నూనె వాడకూడదు. ముఖ్యంగా మరిగించిన నూనెను పదే పదే వాడటం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రిఫైన్డ్ నూనెల కంటే గానుగ నూనెలు శ్రేయస్కరమని, విభిన్న రకాల నూనెలను మారుస్తూ వాడటం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు సూచిస్తున్నారు. సరైన మోతాదు, నాణ్యమైన నూనె ఎంపికే ఆరోగ్యానికి రక్షణ కవచం. మన భారతీయ వంటకాల్లో నూనె అనేది విడదీయలేని భాగం. ఉదయం టిఫిన్ నుండి రాత్రి భోజనం వరకు ప్రతి దశలోనూ నూనెను విరివిగా ఉపయోగిస్తాం. అయితే, రుచి కోసం మనం వాడుతున్న అధిక నూనె మన ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా దేశంలో ఒక్కో వ్యక్తి ఏడాదికి సగటున 23.5 లీటర్ల నూనెను వాడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఐసీఎంఆర్ మార్గదర్శకాలు భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఎఅఓఖీ) ప్రకారం, ఒక ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోజుకు 20 మిల్లీలీటర్లకు మించి నూనె వాడకూడదు. అంటే దాదాపు నాలుగు టేబుల్ స్పూన్లు మాత్రమే. ఒకవేళ మీ కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే, నెలకు మీ నూనె వినియోగం గరిష్ఠంగా 4 లీటర్లకు మించకుండా చూసుకోవాలి. నూనె పూర్తిగా మానేయడం కూడా మంచిది కాదు, ఎందుకంటే విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి పోషకాలను శరీరం గ్రహించాలన్నా, శారీరక శ్రమకు అవసరమైన శక్తి లభించాలన్నా సరైన మోతాదులో కొవ్వు అవసరం. కానీ, మోతాదు మించితే మాత్రం రక్తనాళాల్లో పూడికలు, ఊబకాయం, అధిక రక్తపోటు వంటి గుండె జబ్బులకు దారి తీస్తుంది. మరిగించిన నూనె మళ్లీ వాడటం ప్రాణాంతకమా? మనం చేసే అతిపెద్ద తప్పు ఏమిటంటే.. ఒకసారి డీప్ ఫ్రై చేసిన నూనెను మళ్లీ మళ్లీ వేడి చేసి వాడటం. ఇలా పదే పదే మరిగించిన నూనెలో విషపూరిత రసాయనాలు ఏర్పడతాయి. ఇది కాలేయం దెబ్బతినడానికి క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పు పెరగడానికి కారణమవుతుందని ప్రముఖ పోషకాహార నిపుణులుహెచ్చరిస్తున్నారు. నూనె రంగు మారినా, జిగురుగా తయారైనా లేదా దుర్వాసన వచ్చినా దానిని వెంటనే పారేయడం ఉత్తమం. వేడి చేసినప్పుడు పొగ వస్తున్న నూనెను వాడటం వల్ల శరీరంలో ఆక్సీకరణ ప్రక్రియ పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. రిఫైన్డ్ ఆయిల్ వర్సెస్ కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్.. ఏది మేలు? నూనె నాణ్యత విషయంలో కోల్డ్ ప్రెస్డ్ (గానుగ) నూనెలు అత్యుత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిలో రసాయనాలు ఉండవు, సహజ సిద్ధమైన యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే ఉంటాయి. రిఫైన్డ్ ఆయిల్ తయారీలో గింజలను అధిక వేడికి గురి చేయడం వల్ల అందులోని పోషక విలువలు తగ్గిపోతాయి.



నేహా శర్మ చిక్ మరియు సొగసైన స్టైల్ స్టేట్‌మెంట్‌లో స్టన్స్

# రౌడీ జనార్ధన కోసం భారీ యాక్షన్ సీక్వెన్స్!




రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ మాసీవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ -రౌడీ జనార్ధన-. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నాడు. దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. కీర్తి సురేష్ తొలి సారి విజయ్‌కి జోడీగా నటిస్తుండటం, విజయ్ ఫస్ట్ టైమ్ పక్కా మాస్ క్యారెక్టర్ చేస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పలికే తూర్పు గోదావరి యాస ప్రధాన హైలైట్‌గా నిలవనుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ అంచనాల్ని పెంచేసింది. 80వ దశకంలో సాగే పొలిటికల్ యాక్షన్ డ్రామా ఇది. ఇందు కోసం డిఫరెంట్ మేకోవర్‌తో విజయ్ దేవరకొండ నటిస్తున్నాడు. టీజర్‌లో రౌడీ పాత్రలో విజయ్ సరికొత్తగా కనిపించిన తీరు అభిమానుల్ని, సినీ లవర్స్‌ని విశేషంగా ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. రాయలసీమ ప్రాంతంలో జరిగిన ఓ పొలిటికల్ ఎమోషనల్ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు రవి కిరణ్ కోలా దీన్ని తెరకెక్కిస్తున్నాడు.విజయ్‌తో బ్లాక్ బస్టర్ హిట్‌ని అందించాలనే పట్టుదలతో దిల్ రాజు ఈ మూవీని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మే చివర్లో రామోజీ ఫిల్మ్ సిటీలో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించి సాంగ్‌తో పాటు భారీ యాక్షన్ సీక్వెన్స్‌ని పూర్తి చేయాలని టీమ్ ప్లాన్ చేస్తోంది. ఈ మూవీకి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ అత్యంత కీలకంగా నిలుస్తుందని ఇన్ సైడ్ టాక్.ఈ ఎపిసోడ్‌లో విజయ్ దేవరకొండ ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపించి కేక పెట్టిస్తాడని తెలుస్తోంది. రౌడీలకే రౌడీగా విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమా కావడం, ఇందులో మునుపెన్నడూ లేనంతగా మాస్ క్యారెక్టర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తుండటంతో అభిమానులు, సినీ లవర్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శరవేగంగా షూటింగ్‌ని పూర్తి చేసి ఇదే ఏడాది డిసెంబర్‌లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్లో ఉంటూ తనదైన మార్కుని కోల్పోయిన విజయ్ దేవరకొండ ఈ మూవీతో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని బలంగా కోరుకుంటున్నాడు. అందుకే ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ఈ సినిమా చేస్తున్నాడట. ఈ విషయాన్ని ఆ మధ్య విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్‌తో ఫుల్ క్లారిటీ ఇచ్చేయడంతో మళ్లీ రౌడీ రైజింగ్ అవ్వబోతున్నాడని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

కృతి శెట్టి గ్రేస్ మరియు గ్లామర్ యొక్క విజన్



## టీవీ అవకాశాలు వదిలేయడంతోనే ఆర్థికంగా వెనకబాటు?!



ప్రస్తుతం సౌత్ నుంచి నార్త్ వరకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వెలిగిపోతున్న మృణాల్ ఠాకూర్ తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పరిస్థితుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టెలివిజన్ రంగంలో ఉండగానే తనకు భారీ పారితోషికాలు ఆఫర్ చేశారని.. ఒకవేళ కేవలం డబ్బుకే ప్రాధాన్యత ఇచ్చి ఉంటే తాను ఈ పాటికే మిలియనీర్ అయి ఉండేదాన్నని పేర్కొన్నారు. అయితే పెద్ద మొత్తంలో డబ్బు తనను ఊరించినా కేవలం సంపాదన కోసమే పని చేస్తే తనలోని సృజనాత్మకత, వ్యక్తిత్వం దెబ్బతింటుందని భావించి ఆ అవకాశాలను వదులుకున్నట్లు మృణాల్ స్పష్టం చేశారు.మృణాల్ ఠాకూర్ తన నటనా ప్రయాణాన్ని కాలేజీ రోజుల్లోనే టెలివిజన్ రంగంలో ప్రారంభించారు. 2012లో -ముజ్సే కుచ్ కెహతీ...యే ఖామోషియాన్- సీరియల్‌తో మెప్పించిన ఈ భామ ఆ తర్వాత -కుంకుమ్ భాగ్య- సీరియల్‌తో ఇంటింటికీ చేరువయ్యారు. బుల్బుల్ పాత్రలో తన నటనకు ఐటీఏఅవార్డు కూడా లభించింది. టెలివిజన్ రంగంలో తిరుగులేని గుర్తింపు -ఆదాయం వస్తున్న సమయంలోనే వెండితెరపై తన ముద్ర వేయాలనే బలమైన కోరికతో టీవీ రంగానికి స్వస్తి పలికారు.టీవీ ఇండస్ట్రీని వదిలిపెట్టడం అనేది ఒక సాహసోపేతమైన నిర్ణయమే అయినా కానీ.. మృణాల్ కలలు వెండితెరపై ఫలించాయని చెప్పవచ్చు. మరాఠీ చిత్రాల ద్వారా సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ 2018లో వచ్చిన -లవ్ సోనియా-తో బాలీవుడ్ దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత హృతిక్ రోషన్ సరసన -సూపర్ 30- , జాన్ అబ్రహంతో -బాట్లా హౌస్- వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలను అందుకున్నారు. కేవలం డబ్బు వెనుక పరుగెత్తకుండా తనలోని నటిని సంతృప్తి పరిచే పాత్రల కోసం వేచి చూడటం వల్లే ఈ స్థాయిని చేరుకోగలిగారు.ముఖ్యంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మృణాల్ ఠాకూర్ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. -సీతా రామం- చిత్రంలో సీతామహాలక్ష్మిగా ఆమె పండించిన భావోద్వేగాలు తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ చిత్రానికి ఫిలింఫేర్ ఉత్తమ నటి అవార్డును అందుకోవడమే కాకుండా ఆ తర్వాత -హాయ్ నాన్న-, -ఫ్యామిలీ స్టార్- వంటి చిత్రాలతో టాలీవుడ్ గోల్డెన్ లెగ్‌గా మారిపోయారు. పెద్ద తెరపై మృణాల్ పోషిస్తున్న వైవిధ్యమైన పాత్రలు తను తీసుకున్న నిర్ణయం సరైనదేనని నిరూపించాయి.మృణాల్ ఠాకూర్ ప్రయాణం నేటి తరం నటీనటులకు ఒక స్ఫూర్తిదాయకం. తక్షణ ఆర్థిక ప్రయోజనాల కంటే సృజనాత్మక సంతృప్తికే పెద్దపీట వేయడం వల్ల కలిగే ఫలితాలు ఎలా ఉంటాయో ఈ భామ కెరీర్ నిరూపిస్తోంది. టెలివిజన్ మిలియనీర్ అయ్యే అవకాశాన్ని కాదనుకుని.. వెండితెరపై స్టార్ హీరోయిన్‌గా ఎదగడం ద్వారా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ప్రస్తుతం అడివి శేష్‌తో -డెకాయిట్- వంటి క్రేజీ ప్రాజెక్టులతో ఆమె తన విజయ యాత్రను కొనసాగిస్తున్నారు.

Printed, Published and Owned by VENKATESHWARLU VUPPALA, Printed at KRK Printers #2-3-703, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana- 500013, Published at # 502, Kubera Towers, Narayanaguda, Hyderabad, Telangana -500029, Editor : VENKATESHWARLU VUPPALA, RNI NO: TELTEL/2021/81802, CELL NO: 8125551235, newsindiatelugudaily@gmail.com